
దేవరకద్ర శివాజీనగర్‌లో..


మహమ్మదాబాద్‌లో..


జడ్చర్ల రామమందిరం వద్ద బాలరాముడి విగ్రహం, ఎదురుగా రామసేతు..


జిల్లాకేంద్రం రాజేంద్రనగర్‌లో..


భూత్పూర్‌లో..

జయజయ శుభకర వినాయక

జిల్లావ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద యువత, మహిళలు ఆటాపాటలు, బొడ్డెమ్మలు, కోలాటాలతో సందడి చేస్తున్నారు. అన్నదానాలు, ప్రత్యేక పూజలతో భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. ఆయా మండపాల వద్ద ప్రత్యేక థీమ్‌తో ఏర్పాటు చేసిన గణపతులు ఆకట్టుకుంటున్నాయి. ప్రజలు వీటిని చూడడానికి ఆసక్తి చూపుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


చిన్నచింతకుంటలో బాల రాముడి రూపంలో గణపయ్య..


జడ్చర్లలో 22 అడుగుల భారీ గణపతి


జడ్చర్లలో ముంబయి తరహా రాజా గణపతి


నవాబుపేటలో వన సంరక్షణ గణపతి


ధర్మాపూర్‌లో..


బాదేపల్లి పట్టణం బాబిస్ట్రీట్‌లో బోట్‌లో విహరిస్తున్న వినాయకుడు


జడ్చర్ల ఎర్రసత్యం కాలనీలో గుహలో కొలువుదీరిన గణనాథుడు


టంకరలో ఉయ్యాలలో..


వెన్నాచేడ్‌లో ఏనుగు దంతంపై ఆశీనుడై శివుడి ఒడిలో..

బుక్‌లెట్ విడుదల

మిడ్జిల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్యపాత్ర కమ్యూనిస్టులు పోషించారని సీపీఐ జిల్లా కార్యదర్శి రాములు అన్నారు. బుధవారం వాడ్యాల్‌లో పుచ్చలపల్లి సుందరయ్య, కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలపై, రైతాంగ సమస్యలపై రచించిన బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. జగన్, మాణిక్యం రాజు, యాదయ్య, జంగయ్య, విజయ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు

హన్వాడ: మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తమ సమస్యలను వివరించారు. మండల అధ్యక్షుడు మదన్, కార్యదర్శి స్వామి, ఆంజనేయులుగౌడ్, గోవిందమ్మ, రజిత, రామకృష్ణారెడ్డి, సుజీత్, శ్రీనివాస్, కుర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

టస్మా ఆధ్వర్యంలో నేడు పురస్కారాలు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయలకు, పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలో కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, డీఈఓ తదితరులు పాల్గొంటారని వివరించారు. పట్టణ అధ్యక్షురాలు మాధవి, రాంచందర్‌జీ, అంజిరెడ్డి, రాఘవేందర్‌గౌడ్, సాఫా, సురేందర్‌గౌడ్, హరినాథ్, అత్తర్‌బేగం, రూపవతి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వసతులపై సమాచారం ఇవ్వండి

నవాబుపేట: పాఠశాలల్లో మౌలిక వసతులపై హెచ్‌ఎంలు పూర్తి సమాచారాన్ని మండల కార్యాలయంలో అందించాలని ఎంఈఓ రాజు నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో హెచ్‌ఎంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ జయరాంనాయక్, జీహెచ్‌ఎంలు నాగ్యనాయక్, దశరత్, సీఆర్‌పీ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి యూనిఫామ్స్ సిద్ధం

దేవరకద్ర: మండంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేసే రెండో జత యూనిఫామ్‌లను బుధవారం ఎంఈఓ జయశ్రీ, నోడల్ అధికారి బలరాంలు పరిశీలించారు. దేవరకద్రలోని ఐకేపీలో సిద్ధం చేసిన ఈ యూనిఫామ్స్‌ను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అంజేయాలని సూచించారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్యను అనుసరించి నాణ్యమైన దుస్తులను అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల సిబ్బంది చంద్రశేఖర్‌గౌడ్, రాధిక, శారద తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తి ఎంతో ఉత్తమమైనది

రాజాపూర్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని.. ఉత్తమ అవార్డులను అందుకున్న వారిపై బాధ్యత మరింత పెరిగిందని అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండలస్థాయి అవార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు. సీఎంఓ బాలుయాదవ్ ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన

భూత్పూర్: మండలంలోని పోతులమడుగులో బుధవారం చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసీం సుల్తానా తల్లులకు, గర్భిణులకు పౌష్టికాహారంపై వివరించారు. హెచ్‌బీఎల్ కంపెనీ వారు అంగన్‌వాడీ చిన్నారులకు మూడు జతల డ్రస్‌లను అందించినట్లు వివరించారు. వైద్యాధికారి అబ్దుల్ రబ్, డా. రాధిక, సీహెచ్‌ఓ ఆయూబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

పంట పొలాల్లో నక్కల సంచారం

భూత్పూర్: మండలంలోని ఎల్కిచర్లలో బుధవారం వ్యవసాయ పొలాల్లో నక్కలు సంచరించినట్లు శివకుమార్ అనే రైతు తెలిపారు. ఉదయం తన పొలం వద్దకు వెళ్తుండగా నాలుగు నక్కలు జొన్న చేను, పత్తి చేళ్ల వైపు పరుగెత్తుకుంటూ వెళ్లాయని పేర్కొన్నారు. జూలై 18, 19, 20 తేదిల్లోనూ వరుసగా ఇదే గ్రామానికి చెందిన రైతుల పొలాల వద్ద పశువుల పాకలోని 5 దూడలను చంపి వెళ్లిపోగా.. అప్పట్లో పులులు అని భావించి రైతులు భయపడినట్లు వివరించారు. కాగా ప్రస్తుతం నక్కలు కనిపించడంతో పాకల్లోని పశువులపై రాత్రివేళల్లో దాడులు చేస్తాయేమోనని ఆందోళన చెందుతున్నారు.

విఘ్నేశ్వరుడికి పూజలు చేసిన ఎస్పీ


వినాయక పూజల్లో పాల్గొన్న ఎస్పీ జానకి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి బుధవారం జిల్లా ఎస్పీ డి.జానకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేశారు. అదే విధంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సీఐలు ఎజాజ్, అప్పయ్య, శివకుమార్, నాయకులు సుధాకర్‌రెడ్డి, మనోహర్, అంజన్న, మురళి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యెన్నం పట్టణంలోని పలు చోట్ల వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

వినాయక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

స్థానిక కొత్తగంజి నీలకంఠ మల్లికార్జునస్వామి దేవాలయం వద్ద వీరహనుమాన యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శివశంకర్, హరికృష్ణ, మంతరవి, గోపి, శ్రీనివాస్, నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

ఎమ్మెల్యేను పరామర్శించిన కలెక్టర్


ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలెక్టర్ విజయేందిర, జితేందర్‌రెడ్డి

చిన్నచింతకుంట: దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌టీసీ అశ్వథామ రెడ్డి, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఆదిత్యరెడ్డి దమగ్నాపురం విచ్చేశారు. కృష్ణారెడ్డి చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మాజీ మంత్రికి..

జడ్చర్ల: మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి అకాలమరణం చెందడంతో ఆయనను పలువురు ప్రముఖులు పరామర్శించారు.నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో ఉన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు. శ్వేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చరిత్రను వక్రీకరించి అసత్య ప్రచారం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: చరిత్రను వక్రీకరించి అసత్య ప్రచారంతో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వంటివి కుట్రలు చేస్తున్నాయని.. దేశ స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో వారి పాత్ర ఎంతమాత్రం లేదని సీపీఎం సీనియర్ నాయకుడు కిల్లె గోపాల్ అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి, నాయకులు చంద్రకాంత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఐసీఐసీఐ ప్రతినిధులకు సన్మానం

హన్వాడ: ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను సంస్థ ప్రతినిధులను ఎంపీడీఓ కార్యాయలంలో బుధవారం ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల్లో మొత్తం 16,500 పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతినిధులు రాయుడు, ప్రకాష్, రవికుమార్, కిష్టయ్య, కృష్ణయ్య సత్కారం పొందినవారిలో ఉన్నారు. అంతకుముందు ఇబ్రహీంబాద్ ప్రాథమిక పాఠశాలలో వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ యశోదమ్మ, ఏపీఓ హైమవతి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



జడ్చర్ల టౌన్: పెండింగ్‌లో ఉన్న ఆరునెలల జీతాలు వెంటనే ఇవ్వాలని జడ్చర్ల ఏరియా ఆస్పత్రి పేషెంట్‌కేర్, శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ఆస్పత్రి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌ఎంఓ హరినాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆరునెలలుగా జీతాలు లేక తాము ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు అన్నారు. కార్మికుల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, కార్మికులు వినయ్, రషీద్, విష్ణు, లక్ష్మీదేవి, విజయలక్ష్మి, అలివేలు, మణెమ్మ, నర్సమ్మ, బాలనర్సమ్మ పాల్గొన్నారు.

గౌరవఅధ్యక్షుడిగా ఆదిత్య పరాశ్రీస్వామి

మహబూబ్‌నగర్ రూరల్: శ్రీ అంబత్రయ త్రిశక్తి పీఠం పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామిని సహాయ ఫౌండేషన్ జాతీయ ఆధ్యాత్మిక గౌరవ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్ బుధవారం స్వామిజీని శాలువతో సత్కరించి నియామక పత్రం అందజేశారు. సభ్యులు కుర్మయ్య, సునీల్, హన్మంతరావు, కేశవ్, నాగరాజు, దేవరాజు, అషియన్ రికార్డు హోల్డర్ డాక్టర్ బస్వరాజ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గండీడ్: అక్రమంగా నిల్వచేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేటులో వ్యాపారి వెంకటేష్ గుట్టుగా బియ్యం కొనుగోలు చేసి వేరే ప్రాంతానికి తీసుకెళ్లి అమ్ముతుంటాడు. ఈ క్రమంలో ఇటీవల పలు గ్రామాలకు చెందిన వారి నుంచి బియ్యం కొనుగోలు చేశాడు. ఇట్టి బియ్యం తన షాపులో గుట్టుగా నిల్వ చేశాడు. విషయంపై పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు బుధవారం అక్కడికి వెళ్లి నిల్వ ఉన్న 16 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

గుంతల పూడ్చివేత



దేవరకద్ర: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఇటీవల దేవరకద్ర స్టేషన్ తనిఖీ కోసం వచ్చిన సందర్భంగా ఎస్పీ జానకి పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ నాగన్నలు ఆర్‌అండ్‌బీ అధికారుల సహకారంతో గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. మహబూబ్‌నగర్ నుంచి రాయిచూర్ వెళ్లే జాతీయ రహదారిపై పలు చోట్ల గుంతలను పూడ్చి వేశారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక టీడీగుట్ట (వార్డు నం.33) లోని మడుగుకాలనీలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బుధవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీని బలోపేతం చేద్దాం

దేవరకద్ర: మండలంలో బుధవారం ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. చిన్నరాజమూర్, అడవి అజిలాపూర్, కోయిల్‌సాగర్ గ్రామాలలో కార్యక్రమం కొనసాగింది. కార్యకర్తలు అందరూ సభ్యత్వ నమోదులో పాల్గొనాలని, అలాగే ప్రజలతో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయించాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జీ కొండ ప్రశాంత్‌రెడ్డి కోరారు. పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. నారాయణ రెడ్డి, కృష్ణంరాజు, దశరథ, దేవన్నసాగర్, బాలగౌడ్, అనిల్, నరేష్, కృపాకర్, ప్రవీణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: వీధిలైట్లు అమర్చుతూ కరెంట్ షాక్‌కు గురైన మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ వర్కర్ కొప్పుల వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబం ఇబ్బందులు పడే అవకాశమున్నందున ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నపల్లిలోని చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు

- పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి
- నిమజ్జనానికి వినాయక విగ్రహాలను తరలిస్తున్న భక్తులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో ఐదు రోజులకే కొన్ని ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సిద్ధమవుతున్నాయి. దీంతో అప్పన్నపల్లిలోని గంగోసుకుంట, శ్రీనివాసకాలనీలోని పాలకొండ చెరువు తదితర చోట్ల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తాజాగా బుధవారం రాత్రి గంగోసుకుంటకు కొన్ని విగ్రహాలను భక్తులు తీసుకొచ్చారు. క్రేన్ సాయంతో వాటిని అందులో నిమజ్జనం చేస్తున్నారు. కాగా, అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.


గంగోసుకుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

నిమజ్జనత్సోవాలు ప్రశాంతంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న డీపీఓ పార్థసారథి

గండీడ్: గ్రామాల్లో నిమజ్జనోత్సవాలు సాఫీగా జరిగేలా చూడాలని డీపీఓ పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 13 అన్ని గ్రామాల్లో ఓటరు లిస్టులను గ్రామపంచాయతీల వద్ద వేయాలన్నారు. ఎంపీడీఓ దేవన్న, తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీఈఓ నరేందర్‌రెడ్డి, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవాబుపేట: వినాయక నిమజ్జనానికి చెరువుల పరిశీలన చేయాలని ఎంపీడీఓ జయరాంనాయక్, తహసీల్దార్ నాన్యనాయక్‌లు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ బద్రు నాయక్, ఏపీఓ జ్యోతీ ఉన్నారు.

మిడ్జిల్: వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ సూచించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల గ్రామ శివారులో గల చెరువులో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక సీఐ ఆదిరెడ్డి తెలిపారు. బుధవారం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తులతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడి నిమజ్జనోత్సవానికి అంగీకరింపజేశారని తెలిపారు. ఈనెల 17న మాత్రం మిలాద్ ఉన్‌నబీ పండుగ ఉన్నందున ఆ ఒక్కరోజు గణేష్ నిమజ్జనం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

నల్లకుంటలో అక్రమ నిర్మాణాలను కూల్చాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జడ్చర్ల మున్సిపల్ పరిధిలో నల్లకుంట ఎఫ్‌టీఎల్ లెవెల్‌లో అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లకుంటలోని సర్వే నెంబర్ 75లో అక్రమంగా నిర్మాణాలు వెలుస్తున్నాయని అన్నారు. విషయంపై జడ్చర్ల అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



రాజాపూర్: తిరుమలాపూర్ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యల్ని పరిష్కరించాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపల్లి యాదయ్య.. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ముఖ్యంగా పాడిపశువులకు రోగమొస్తే ఎనమిది కిలోమీటర్లు రాజాపూర్ మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తున్నదని అన్నారు. కచ్చితంగా తిరుమలాపూర్ గ్రామంలో పశువుల దవాఖాన ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.